TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954


పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 169   మంగళవారం 11-02-2025   పేజీలు :06   వేల : 05/-

## ప్రెసిడెంట్ మస్క్'టైమ్ మ్యాగజైన్ కవర్ పేజీ



ప్రపంచ బిలీయనర్ ఎలాన్ మస్క్‌ను అమెరికా అధ్యక్షుడిగా పేర్కొంటూ టైమ్ మ్యాగజైన్ ఓ కవర్ పేజీని ప్రచురించడం సంచలనంగా మారింది. ఓవల్ ఆఫీస్‌లోని అమెరికా అధ్యక్షుడి స్థానంలో మస్క్ కాఫీ కప్‌తో కూర్చొని ఉన్నట్లుంది. అలాగే, "ఇన్‌సైడ్ ఎలాన్ మస్క్ వార్ ఆన్ వాషింగ్టన్" అనే పేరుతో కవర్ పేజీ కథనం రాసింది. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్నప్పటి నుంచి ఇప్పటి వరకు ట్రంప్ కోసం మస్క్ చేసిన కృషిని, ప్రస్తుత ట్రంప్ ప్రభుత్వానికి అందిస్తున్న సహకారాన్ని వివరించింది. దేశంలో ఉన్న మిలియన్ల మంది ప్రభుత్వ ఉద్యోగుల భవిష్యత్తు మస్క్ దయపై ఆధారపడి ఉందని టైమ్ తన కథనంలో తెలిపింది. మస్క్ ట్రంప్‌నకు తప్ప మరెవరికీ జవాబుదారీగా వ్యవహరించరని పేర్కొంది. తన అజెండాకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు ఉండేలా మస్క్ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని, ఈ నేపథ్యంలోనే యుఎస్‌ఎయిడ్‌ను మూసివేయించారని పత్రిక విమర్శించింది.కాగా, టైమ్ మ్యాగజైన్ మస్క్‌ను కవర్‌పేజీపై ప్రచురించడం ఇది రెండోసారి. గతేడాది జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు కీలకపాత్ర పోషించారని చెబుతూ మస్క్‌ను 'కింగ్ మేకర్'గా పేర్కొంది. 'సిటిజన్ మస్క్: ఆయన చేయవలసిన జాబితాలో తరువాత ఏంటి?' అనే టైటిల్‌తో కవర్ పేజీని ప్రచురించింది. అయితే, ట్రంప్ కథనంపై ట్రంప్ వ్యంగ్యంగా స్పందించారు. 'టైమ్ మ్యాగజైన్ ఇంకా నడుస్తోందా..? ఇప్పటి వరకు అది ఉన్న విషయమే నాకు తెలియదు' అని వెటకారంగా అన్నారు. అలాగే, మస్క్ అమెరికాలో జన్మించలేదు కాబట్టి ఆయన ఎప్పటికీ దేశాధ్యక్షుడు కాలేరని ట్రంప్ స్పష్టం చేశారు. తన ఆదేశాలకు అనుగుణంగానే ఎలాన్ పని చేస్తున్నారని చెప్పారు.

## నమీబియా జాతిపిత సామ్ నుజోమా మృతి



విండ్‌హెూక్ : నమీబియా జాతిపిత సామ్ నుజోమా (95) మరణించారు. విండ్‌హెూక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శనివారం రాత్రి మర ణించినట్లు ప్రస్తుత నమీబియా అధ్యక్షుడు నాంగోలో మ్బుంబా ఆదివారం ప్రకటించారు. జర్మనీ సుదీర్ఘ వలసపాలన, దక్షిణాఫ్రికా నుండి స్వాతంత్ర్యం కోసం యుద్ధం తర్వాత దేశాన్ని ప్రజాస్వామ్యం, స్థిరత్వం వైపు నడిపించేందుకు తీవ్రంగా కృషి చేశారు. 15 ఏళ్ల పాటు నమీబియా మొదటి అధ్యక్షుడిగా పనిచేశారు. దక్షిణాఫ్రికాకు చెందిన నెల్సన్ మండేలా, జింబాబ్వేకు చెందిన రాబర్ట్ ముగాబే, జాంబియాకు చెందిన కెన్నెత్ కౌండా, మొజాంబిక్‌కు చెంన సమోరా మాచెల్‌ల మాదిరిగానే వలసవాద, తెల్లజాతీయుల పాలన నుండి తమ దేశాలకు స్వాతంత్ర్యం తెప్పించిన ఆఫ్రికన్ నేతల్లో సామ్‌నుజోమా చివరివారు.

## ఆర్‌జి కర్ మెడికోకు న్యాయం చేయండి

కొల్‌కతా : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్‌జి కర్ ఆసుప్రతి హత్యాచారం ఘటన బాధితురాలికి న్యాయం జరగాలనే డిమాండ్‌తో ఆదివారం కొల్‌కతాలో భారీ మౌన ర్యాలీ నిర్వహించారు. బాధితురాలి తొలి జయంతి సందర్భంగా 'అభరు మంచ్' బ్యానర్ కింద నిర్వహించిన ఈ ర్యాలీలో వైద్యులు, వైద్య సిబ్బందితో పాటు సాధారణ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గన్నారు. కొల్‌కతా యూనివర్శిటీ క్యాంపస్‌కు సమీపంలోని కాలేజ్ స్వేర్ వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఉత్తర కొల్‌కతాలోని ప్రభుత్వ ఆసుపత్రి వరకూ జరిగింది. అక్కడ భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో ర్యాలీ ముగిసింది. ర్యాలీ కారణంగా ఆసుపత్రి వద్ద పశ్చిమ బెంగాల్ పోలీసులతో పాటు సెంట్రల్ ఇండిస్టియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్‌ఎఫ్) సిబ్బంది పెద్ద సంఖ్యలో మోహరించారు. సుప్రీంకోర్టు ఆదేశాల తరువాత ఆసుపత్రి వద్ద సిఐఎస్‌ఎఫ్ భద్రతను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆదివారం




ర్యాలీలో పాల్గనవారు నోటికి నల్లటి బట్టలు కట్టుకుని, బాధితురాలికి న్యాయం చేయాలని ఉన్న ప్లకార్డులు చేతితో పట్టుకున్నారు. కాగా, బాధితురాలి జయంతి సందర్భంగా నార్త్ 24 పరగణాస్ జిల్లాలో ఆదివారం మరొక ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బాధితురాలి తల్లిదండ్రులు కూడా పాల్గన్నారు. ఈ కేసులో సిబిఐ దర్యాప్తుతో తాము సంతృప్తి చెందడం లేదని తల్లిదండ్రులు పేర్కొన్నారు. అలాగే, ఇదే జిల్లాలో బాధితురాలి జ్ఞాపకార్థం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

## మహా కుంభమేళాలో 'ఆధ్యాత్మిక సేద్యానికి' ప్రోత్సాహం

మహాకుంభ్ నగర్ : ప్రస్తుతం సాగుతున్న మహా కుంభమేళా కోసం ప్రయాగ్‌రాజ్‌లో లక్షలాది మంది భక్తులు సమీకృతం కాగా, జాతీయ రైతు పురస్కారం అందుకున్న ప్రదీప్ కుమార్ దీక్షిత్ ఈ సందర్భాన్ని రైతుల్లో గోవు ఆధారిత ప్రకృతి, 'ఆధ్యాత్మిక సేద్యం'ను ప్రోత్సహించడానికి ఉపయోగించుకుంటున్నారు. ఉత్తర ప్రదేశ్ హర్దోయి జిల్లాకు చెందిన 50 ఏళ్ల కామర్స్ పట్టభద్రుడు దీక్షిత్ ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో ప్రకృతి సేద్యం సాగిస్తున్నారు. మహాకుంభ్ నగర్‌లోని సెక్టార్ 8లో ఆయన 'ప్రకృతిక్ కిసాన్ పరివార్' (ప్రకృతి రైతుల కుటుంబం) బ్యానర్ కింద ఒక శిబిరం ఏర్పాటు చేశారు.త్రివేణి మార్గ్ ఖాదీ ఎగ్జిబిషన్‌లో గోవు ఆధారిత సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న స్టాళ్లను కూడా ఆయన ఏర్పాటు చేశారు. దీక్షిత్ 'పిటిఐ'తో మాట్లాడుతూ, 'వందలాది మంది ప్రగతిశీలక రైతులు మా శిబిరాన్ని సందర్శించి, గోవు ఆధారిత సేద్య పద్ధతులు అనుసరిస్తామని ప్రతిన బూనారు' అని తెలిపారు. అసలు గోండాకు చెందిన దీక్షిత్ పద్మశ్రీ అవార్డు గ్రహీత సుభాష్ పలేకర్, ఆచార్య దేవ్‌వ్రత్ నుంచి శిక్షణ పొందిన తరువాత 2009లో ప్రకృతి సేద్యం చేయనారంభించారు. ఆయన తన హర్దోయి ఫార్మ్‌లో 15 ఆవులతో ఒక గోశాల ఏర్పాటు చేశారు. అది ఆతరువత కుటుంబ కార్యక్రమంగా మారింది. ఆయన 23 ఏళ్ల కుమారుడు, వ్యవసాయ పట్టభద్రుడు అనుపమ్, అతని భార్య సుష్మ చురుకుగా ఆ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఉత్తర ప్రదేశ్ గో సేవ ఆయోగ్ చైర్మన్ శ్యామ్ బిహారి గుప్తా కుంభమేళాలో దీక్షిత్ కృషిని శ్లాఘించారు. 'దీక్షిత్ రైతు కావడంతో పాటు వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల ప్యాకేజింగ్ కూడా చేస్తున్నారు, తమ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు రైతులను ప్రోత్సహిస్తున్నారు' అని గుప్తా తెలిపారు. దీక్షిత్ ప్రభుత్వం మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అణుశక్తిని బలోపేతం చేయండి

## ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ ఆదేశాలు



ప్యాంగ్‌యాంగ్ : అణ్వాయుధాల తయారీని బలోపేతం చేయాలని ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తన అధికారులను ఆదేశించినట్టు తెలుస్తోంది. కిమ్ ఇలాంటి ఆదేశాలను గతంలో అనేకసార్లు చేశారు. అయితే, జపాన్ ప్రధాని ఇషిబా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ల మధ్య తాజాగా ద్వైపాక్షిక భేటీ జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. శనివారం కొరియన్ పీపుల్స్ ఆర్మీ 77వ వ్యవస్థాపక దినోత్సవంలో కిమ్ పాల్గన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "న్యూక్లియర్ ఫోర్స్ సహా ప్రత్యర్థులను భయపెట్టే అన్ని రకాల ప్లాన్లను బలోపేతం చేయాలి. అత్యాధునిక అణ్వాయుధాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నాం" అని కిమ్ తెలిపారు. ఈ సందర్భంగా రష్యాకు తన మద్దతును పునరుద్ఘాటించారు. మాస్కో ప్రజలు, దళాలు వారి దేశ సార్వభౌమాధికారం, భద్రత, ప్రాదేశికతను కాపాడుకునేందుకు కృషి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో కిమ్ విషయంలో కొన్ని సందర్భాల్లో కఠినంగా ఉన్నా.. మరికొన్నిసార్లు చూసీచూడనట్టు వ్యవహరించారు. 2019లో వియత్నాంలో జరిగిన భేటీలో అణ్వాయుధాలు వదిలేసే విషయంలో ఉత్తర కొరియా వెనక్కి తగ్గలేదు. దీంతో నాటి చర్చలు విఫలమయ్యాయి. బైడెన్ అధికారంలోకి వచ్చాక ఇరు దేశాల మధ్య దూరం మరింత పెరిగింది. మరోవైపు.. ఇటీవల దక్షిణ కొరియా, జపాన్‌లతో ప్యాంగ్‌యాంగ్ సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గతేడాది ఉత్తర కొరియా వరుసగా క్షిపణి పరీక్షలు నిర్వహించింది. దక్షిణ కొరియా, అమెరికా నుంచి తమకు ముప్పు పొంచి ఉందని ప్యాంగ్‌యాంగ్ ఆరోపించిన సంగతి తెలిసిందే. తమపై దాడికి పాల్పడితే ఎదుర్కోవడానికి అణ్వాయుధాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించింది.

## యుఎస్‌ఎయిడ్‌పై ట్రంప్ ఆదేశాలకు బ్రేక్

వాషింగ్టన్ : అంతర్జాతీయ అభివృద్ధికి సాయమందించే అమెరికా సంస్థ (యుఎస్‌ఎయిడ్)పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జారీ చేసిన ఆదేశాలకు బ్రేక్ పడింది. ఈ సంస్థకు చెందిన వేలాదిమంది ఉద్యోగులు సెలవుపై వెళ్లాలని, విదేశాల్లో దీనికోసం పనిచేసే వారు 30రోజుల్లో వెనక్కి రావాలని ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాల అమలును తాత్కాలికంగా నిలుపుచేస్తూ శుక్రవారం ఫెడరల్ జడ్జి ఉత్తర్వులిచ్చారు. యుఎస్ ఎయిడ్ సంస్థ ఉద్యోగులు, విదేశాల్లో పనిచేసే అభివృద్ధి కార్యకర్తల విషయంలో రెండు ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు చేసిన వాదనలను యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి కార్ల్ నికొలస్ విన్నారు. ఆ నిర్ణయాల అమలు వల్ల తలెత్తే ముప్పు, ఇబ్బందులను సంఘాలు వివరించాయి. ఆరు దశాబ్దాలుగా పనిచేస్తున్న ఈ సహాయక సంస్థను అకస్మాత్తుగా మూసివేయడానికి ట్రంప్‌కు అధికారం లేదని, కాంగ్రెస్ అనుమతి వుండాల్సిందేనని అమెరికన్ ఫారిన్ సర్వీస్ అసోసియేషన్, అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ వాదించాయి. డెమొక్రటిక్ సభ్యులు కూడా ఇదే వాదన వినిపించారు. ఉద్యోగులు సెలవుపై వెళ్లాలని, విదేశాల్లో




పనిచేసే వారు 30రోజుల్లో వెనక్కి రావాలని ట్రంప్ ఇచ్చిన ఆదేశాల అమలును తాత్కాలికంగా నిలుపుచేస్తూ శుక్రవారం ఫెడరల్ జడ్జి ఉత్తర్వులిచ్చారు. అభివృద్ధి కార్యకలాపాలకు ఉద్దేశించిన నిధులను స్తంభింపజేయాలన్న ట్రంప్ ఉత్తర్వులను తాత్కాలికంగానైనా నిలుపు చేయడానికి న్యాయమూర్తి తిరస్కరించారు. ఉద్యోగులకు సంబంధించిన వాదనలు, కోర్టు సమీక్ష జరగాల్సిన నేపథ్యంలో ఈ చర్య తీసుకోలేమని చెప్పారు. సంస్థ పేరును చెరిపివేయడానికి ట్రంప్ ప్రభుత్వం శుక్రవారం చర్యలు చేపట్టింది. వాషింగ్టన్ హెడ్‌క్వార్టర్స్ ఎదురుగా గల రాతి ఫలకంపై గల పేరును కప్పిపుచ్చేలా కొంతమంది వర్కర్లు టేప్‌ను అంటించారు. యుఎస్‌ఎయిడ్ పతాకాలను కిందకు లాగిపడేశారు.

## అడవిలో తుపాకుల గర్జన...

## 31 మంది నక్సల్స్ మృతి



బీజాపూర్: ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో వామపక్ష తీవ్రవాదం (ఎల్‌డబ్లు)పై చేపట్టిన భారీ కార్యక్రమంలో ఆదివారం ఎన్‌కౌంటర్ చోటు చేసుకోగా భద్రత బలగాలు 31 మంది నక్సలైట్లను కాల్చిచంపాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఎదురుకాల్పుల ఘటనలో ఇద్దరు భద్రత సిబ్బంది కూడా మరణించినట్లు, మరి ఇద్దరు సిబ్బంది గాయపడినట్లు పోలీసులు తెలియజేశారు. ఈ ఘటనలో ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇంత వరకు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 81 మంది నక్సలైట్లను భద్రత బలగాలు మట్టుబెట్టాయి. ఆదివారం ఉదయం నక్సలైట్ల వ్యతిరేక కార్యక్రమంపై వేర్వేరు భద్రత దళాల సంయుక్త బృందం వెళ్లినప్పుడు ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలో ఒక అడవిలో తాజా కాల్పుల పోరు చోటు చేసుకుందని బస్తర్ రేంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పి సుందర్ రాజ్ వెల్లడించారు. 'ఈ ఎన్‌కౌంటర్‌లో 31 మంది నక్సలైట్లు హతులయ్యారు' అని ఆయన తెలిపారు. ఘటన ప్రదేశం నుంచి భారీ స్థాయిలో ఆయుధాలు, పేలుడు వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఇద్దరు భద్రత సిబ్బంది రాష్ట్ర పోలీస్ జిల్లా రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి)కి చెందిన ఒకరు, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్)కు చెందిన మరొకరు కూడా ఈ కాల్పుల పోరులో మరణించినట్లు, మరి ఇద్దరు సిబ్బంది గాయపడినట్లు ఆయన చెప్పారు. క్షతగాత్రులైన ఇద్దరు జవాన్లకు ప్రాణాపాయం తప్పిందని, వారిని చికిత్స నిమిత్తం మెరుగైన వైద్య కేంద్రానికి హెలికాప్టర్‌లో తరలిస్తున్నారని ఆయన తెలిపారు. అదనపు భద్రత సిబ్బందిని ఆ ప్రదేశానికి హుటాహుటిని తరలించినట్లు, ఆ ప్రాంతంలో గాలింపు కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్‌లలో మరణించిన 81 మంది నక్సలైట్లలో 65 మంది ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ డివిజన్‌లో హతమయ్యారు. నిరుడు ఛత్తీస్‌గఢ్‌లో వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రత బలగాలు 219 మంది నక్సలైట్లను మట్టుబెట్టాయని పోలీసులు తెలియజేశారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# కొడంగల్ లో రైతు ధర్నా



**కోస్గి (మన వెలుగు)ఫిబ్రవరి 10:** బిఆర్ ఎస్ పార్టీ పిలుపుమేరకు కోస్గిలో రైతు ధర్నాలో కేటీఆర్ గారు పాల్గొనడం జరిగింది. తుంకిమెట్ల జెండా కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి బయలుదేరి లగచర్ల రైతుల దగ్గరికి వెళ్లి పరామర్శించారు . అక్కడినుండి కొద్ది బయలుదేరి రైతు ధర్నాలో పాల్గొనడం జరిగింది. కల్వకుంట్ల తారక రామారావు గారు మాట్లాడుతూ ఒక సంవత్సరం నుండి తెలంగాణలో కౌరవుల పాలన జరుగుతుందని దుయ్యబట్టాడు. 14 నెలల్లో పాలన బాగాలేదు అని రైతు భరోసా జరగలేదు 100% రుణమాఫీ ఏ ఊరిలో కూడా జరగలేదు వరి పంటకి బోనస్ పడలేదు. ఆడబిడ్డలకి 2500 రాలేదు తులం బంగారం ఇవ్వడం లేదు. రైతుల భూములు గుంజుకోని అక్రమ కేసులు పెడుతున్నారు అని ఎవరు భయపడొద్దు మీకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది. మళ్లీ ఎలక్షన్స్ వస్తే కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిస్తామని అన్నారు.

# పిడిఎస్ బియ్యం అక్రమ దందాను చెదించిన పోలీసులు



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 10:** భైంసా పట్టణంలోని ఎస్పీ క్యాంప్ ఆఫీస్ లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల మీడియా సమావేశం.గత రెండు రోజుల క్రితం భైంసా లో పట్టుకున్న పిడిఎస్ బియ్యం అక్రమ దందాను చెదించిన పోలీసులు మహారాష్ట్ర ధర్మబాద్ లో అక్కడి పోలీసుల సహకారంతో భైంసా ఎఎస్పీ అవినాష్ కుమార్,నిర్మల్ ఎఎస్పీ రాకేష్ మీనా తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని మహారాష్ట్ర ధర్మాబాద్ లోని ఓ గోదాం లో నిల్వఉంచిన తెలంగాణాను చెందిన రేషన్ బియ్యాన్ని వాహనాలను సీజ్ చేసిన పోలీసులు .ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి 400 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసారు.ఈ మాఫియా వెనక ఎంతటివారున్న వదలబోమని తెలిపారు.అక్రమ రేషన్ మాఫియా కేసును ఛేదించిన భైంసా ఎఎస్పీ అవినాష్ కుమార్ ను,నిర్మల్ ఎఎస్పీ రాకేష్ మీనాను,ముధోల్ సిఐ మల్లేష్,భైంసా సిఐ గోపీనాథ్,నైలు లను అభినందించిన ఎస్పీ జానకి షర్మిల వున్నారు.

# గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలి

## - చిన్నారులతో కలిసి భోజనంచేసిన అదనపు కలెక్టర్ ఫైజాన్అహ్మద్



**ముధోల్ (మన వెలుగు )ఫిబ్రవరి 10:** గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలని అదనపు కలెక్టర్ ఫైజాన్అహ్మద్ అన్నారు. స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని పేండ్పల్లి గ్రామాన్ని సందర్శించారు. ఆయా వార్డుల్లో పర్యటించారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారంలేకుండా చూడాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామస్తులు పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీచేశారు. ఉపాధ్యాయులు బోదించిన పాఠాలను విని విద్యార్థులతో సమాదానాలు అడిగి సంతృప్తి వ్యక్తంచేశారు. విద్యార్థులకు హాజరుపట్టికను పరిశీలించారు. అక్కడి నుంచి అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి చిన్నారులతో కలిసి మధ్యాహ్న భోజనంచేశారు. ఆయన వెంట డీఎల్పీఓ సుదర్శన్, ఎంపీడీవో సుధాకర్రెడ్డి, ఎంపీవో మోజంహుస్సేన్, ఏపీఓ శివలింగం, కార్యదర్శి కవిత, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ

## - ముధోల్ ఎంపీడీవో శివకుమార్





**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 10:** గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేకంగా శ్రద్ధను చూపడం జరుగుతుందని ముధోల్ ఎంపీడీవో శివకుమార్ అన్నారు. ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. గ్రామంలో చేపట్టిన పారిశుద్ధ పనులను పరిశీలించి సిబ్బందికి సలాం సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎప్పటికప్పుడు మురికి కాలువలను శుభ్రం చేయడంతో పాటు చెత్తను ఎత్తివేయాలని సూచించారు అదేవిధంగా తడి- పొడి చెత్తను వేరు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలోని పల్లె ప్రకృతి వనంతో పాటు వైకుంఠధామాన్ని పరిశీలించారు. క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలోని వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా చేపట్టిన పారిశుద్ధ్య పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు సైతం తమవంతు బాధ్యతగా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలన్నారు. చెత్తను మురుగు కాలువల్లో వేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్ తదితరులున్నారు.

# అష్ట చిన్నారులను వసతి గృహానికి తరలింపు



**ముధోల్ (మనవెలుగు )ఫిబ్రవరి 10:** ముధోల్ మండలంలోని అష్ట గ్రామానికి చెందిన నిమ్మ గంగాధర్, నిమ్మ పుష్ప అనే ఇద్దరు చిన్నారులు ఇటీవల అష్ట గ్రామంలో జరిగిన సంఘటనలో అనాథలుగా మిగిలిపోయారు. దీంతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశాలతో ఇద్దరు చిన్నారులను వసతి గృహానికి తరలించారు. సోమవారం భైంసా వివేకానంద ఆవాసంలో ఉన్న చిన్నారులను నిర్మల్ లోని బాల సదనం వసతి గృహానికి బాలల సంక్షేమ పరిరక్షణ సమితి అధికారి దేవి మురళి, సభ్యులు సల్ల శ్రీలతలు వసతి గృహానికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాలతో ఇద్దరు పిల్లల విద్య తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి వసతి గృహాలకు చేర్పించడంతో అష్ట గ్రామస్తులు ప్రత్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ సమితి సభ్యులు సగం రాజు, లక్ష్మణ్, అంగన్వాడి టీచర్ దేవి బాయ్, మాజీ సర్పంచ్ అశోక్ తో పాటు తదితరులున్నారు.

# దమ్ముంటే రాజినామా చెయ్యి



**నారాయణ పేట ప్రతినిధి (మనవెలుగు) ఫిబ్రవరి 10 :** టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు, రైతులకు రుణమాఫీ చేసాం, రైతు భరోసా ఇచ్చాం, కళ్యాణ లక్ష్మి తొపాటు తులం బంగారం కూడా ఇస్తాం అని అంటివి ఒక్క ఆడబిడ్డ కన్న తొలం బంగారం ఇచ్చావా... బంగారం షాపు వాళ్ళు నిన్ను నమ్ముత లేరా....మహిళలకు నెలకు 2500 కూడా ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నావు కదా రేవంత్ రెడ్డి నీకు నేను ఒక బహిరంగ సవాల్ విసురుతున్న నీకు దమ్ముంటే మగాడివైతే కొడంగల్ నుంచి రాజీనామా చేయి మా నరేందర్ రెడ్డి నీ పైన పోటీ చేసి 50,000 పైచిలుకు మెజార్టీతో నరేంద్ర రెడ్డి గెలుస్తాడు ఒకవేళ గెలవక పోయినచో నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా అని బహిరంగ సవాల్ విసిరాడు కౌరవుల పాలనలో దుర్యోధనుని పాలనలా ఉంది నీ పరిపాలన నీవు ఇచ్చిన ఒక్క మాటకైనా నిలబడి ఉన్నావా రేవంత్ రెడ్డి తొండలు గుడ్లు పెట్టని భూములు అని అన్నావు ఈరోజు పచ్చని పంటలతో అవి కళ కళ లాడుతున్నాయి, ముఖ్యమంత్రి కదా అబద్ధాలు మాట్లాడవని అనుకున్నాం ఇదేనా నీ పరిపాలన నీకు దమ్ముంటే నా సవాల్ ని స్వీకరించమని కేటీఆర్ ఈ సందర్భంగా తెలిపారు

# ఆర్ఎంపి లకు శిక్షణ అందించాలని విజ్ఞప్తి




**ముధోల్(మనవెలుగు )ఫిబ్రవరి10:** గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ప్రథమ చికిత్సల అందిస్తున్న ఆర్ఎంపి లకు శిక్షణను అందించి గుర్తింపు నివ్వాలని అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు మోహన్ విజ్ఞప్తి చేశారు. సోమవారం కుంటాల మండల కేంద్రంలో నిర్వహించిన ఆర్ఎంపీల సమావేశంలో జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన తర్వాత వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం శిక్షణను కల్పించకపోవడానికి తోడు టీఎంసీ దాడులతో అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి శిక్షణను అందించి గుర్తింపు నివ్వాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కుంటాల మండల అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షులు సురేష్, మాజీ అధ్యక్షులు రమేష్, శ్రీనివాస్, రవి, రాజురాయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ను ఓడించాలి

## - ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి



**ముధోల్ (మన వెలుగు )ఫిబ్రవరి 10 :** ఉత్తర తెలంగాణకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. సోమవారం భైంసా పట్టణం లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తర తెలంగాణ నుంచి ఒకే ఒక మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నారని, మిగతా మంత్రులంతా దక్షిణ తెలంగాణ వారేనని, దీంతో తెలంగాణ ప్రాంతం అభివృద్ధిలో వెనుక బడుతుందని అన్నారు. ప్రతి కార్యకర్త ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ముధోల్ నియోజకవర్గం లో 4890 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, 25 మంది ఓటర్లకు ఒక ఇన్చార్జిగా నియమించి, బాధ్యతలు అప్పజెప్పడం జరుగుతుందన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను సైతం పిలిపించి వారు ఓటు హక్కును వినియోగించుకునేలా ఇంచార్జి లు కృషి చేయాలన్నారు. ముధోల్ కు చెందిన సంతోష్ 285 మంది పట్టభద్రులకు ఓటు హక్కు కల్పించడంలో కృషి చేయడంతో వారిని అభినందించారు. భైంసా పట్టణంలో తాజా మాజీ కౌన్సిలర్లు తొమ్మిది మంది బాధ్యతగా తీసుకొని పట్టభద్రులను కలిసి, బిజెపి అభ్యర్థులకు ఓటు వేసేలా పాటుపడాలన్నారు. నియోజకవర్గం లో 90 శాతం ఓట్లు బిజెపి అభ్యర్థులకు వచ్చేలా కృషి చేయాల్సిన బాధ్యత స్థానిక నాయకత్వంపై ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనతో ప్రజలు విసుగు చెందారని, రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఉపాధ్యాయులు బిజెపి పక్షాన ఉన్నారని, ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయ బావుటా ఎగురవేయలన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సి అభ్యర్థి కొమురయ్య ను గెలిపించాలన్నారు.

**నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులకు సన్మానం...**ఇటీవల బిజెపి పార్టీ నూతన మండల అధ్యక్షులను ఎన్నుకోవడంతో వారిని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి సన్మానించారు కుబీర్ మండల అధ్యక్షులు గా ఎన్నికైన యే షాల దత్తాత్రి, ముధోల్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన కోరిపోతన్న, భైంసా మండల అధ్యక్షురాలిగా ఎన్నికైన సిరం సుష్మరెడ్డి, తానుర్ మండల అధ్యక్షునిగా ఎన్నికైన లక్ష్మారెడ్డిని సత్కరించారు. కార్యక్రమాల్లో బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ హరి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపల్లి గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ముస్తాబైన సమ్మక్క -సారలమ్మ గద్దెలు



**ముధోల్( మన వెలుగు)10 :** ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తాం డ గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వ హించే సమ్మక్క -సారలమ్మ జాతరకు గద్దెలు ముస్తాబైనట్లు దేవదాయ స్థాప కులు రేణుకమ్మ సోమవారం ఒక ప్రక టనలో తెలిపారు. ఈ జాతరకు నియోజకవర్గ కేంద్రమైన ముధోల్, బా సర,తానూర్, కుంటాల, లోకేశ్వరం, కుబీర్, భైంసా, నిజామాబాద్, హైదరా బాద్ పట్టణాల నుండి కాకుండా మహా రాష్ట్ర లోని ముంబై, ధర్మబాద్ ప్రాంతా ల నుండి భారీగా సంఖ్యలో భక్తులు స మ్మక్క- సారాలమ్మలను దర్శించుకుం టారు. సమ్మక్క -సారలమ్మలు కోరిన కోరికలు తీర్చి అమ్మవారిని భక్తుల న మ్మకం. ఈనెల 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు సమ్మక్క -సారలమ్మ జాత ర జరుగుతుందన్నారు. సమ్మక్క -సారలమ్మ గద్దెలను 12 తేదీన కనక పనం గద్దెపైకి వచ్చును, సరళమ్మ దేవత గడ్డి పైకి వర్చును.13వ తేదీన శ్రీ సమ్మక్క గద్దె పైకి వచ్చును, 14వ తేదీన శుక్రవారం భక్తులు సమ్మక్క- సారలమ్మ దేవతలకు ఓడి బియ్యం నిలువెత్తు బంగారం, బోనాలు మేకల తో మొక్కులను సమర్పించబడును. చివరి రోజైన 15వ తేదీన ఆదివారం సమ్మక్క-సారలమ్మ తిరిగి వనప్రవేశం గా వెళతారు. దీంతో ఈ జాతర నాలు గు రోజులపాటు ఎంతో వైభవంగా జరుగుతుందని దేవాదాయ ధర్మకర్త రేణుకమ్మ ధర్మకర్తలు పూజారులు సతీష్ నిర్వాహకులు తెలిపారు.

# బాధిత కుటుంబానికి నాయకుల పరామర్శ

**ముధోల్:( మన వెలుగు) ఫిబ్రవరి10:-** మండల కేంద్రమైన ముధోల్ లోని అంబేద్కర్ నగర్ కు చెందిన మాజీ వార్డ్ సభ్యుడు గడ్ పాలే జనార్ధన్ ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందాడు. దీంతో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కు టుంబాన్ని పరామర్శించారు. అదేవి ధంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ బోస్లే నారాయణరావు పటేల్ బా ధిత కుటుంబ సభ్యులను ఫోన్ ద్వా రా పరామర్శించి కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి,అజీజ్,అయాజ్, దిగంబర్ తదితరులున్నారు.